జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

మంగళవారం | 2 | సెప్టెంబర్ | 2025 ♦ పేజీలు : 5



## వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా సురక్షితంగా నిర్వహించాలి

**మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక వినాయక నిమజ్జనం శోభాయాత్రను ఎలాంటి ఆటంకాలు లేకుండా, సురక్షితంగా నిర్వహించేందుకు ఖమ్మం నగర పాలక సంస్థ ఏర్పాట్లు చేపడుతోంది. ఈ క్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య శోభాయాత్ర జరగనున్న ప్రధాన రూట్లను పరిశీలించారు.పరిశీలనలో భాగంగా శోభాయాత్ర రూట్లలో ఎక్కడైనా చెట్ల కొమ్మలు,

మిగతా 2 లో...




## విపత్తు నిర్వహణ నిధుల క్రింద చేపట్టిన పనులు వివరాల

# సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

### సీఎం రేవంత్ రెడ్డి

- డిజాస్టర్ ఫండ్ యూసిలు సమర్పించాలి
- ♦ భారీ వర్షాలు, వరద నష్టం, సహాయంపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం, విపత్తు నిర్వహణ నిధుల క్రింద చేపట్టిన పనులు వివరాలతో కూడిన సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.భారీ వర్షాలు, వరద నష్టం,సహాయంపై సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దనసరి అనసూయ (సీతక్క),కోమటి రెడ్డి వెంకటరెడ్డి,తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వివేక్ వెంకట స్వామి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు లతో కలిసి,హైదరాబాద్ నుండి సోమవారం అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి,మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలు పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు

మిగతా 2 లో...



## మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

- నిర్దేశిత లక్ష్యం మేరకు ఓపెన్ స్కూల్లో మహిళలను జాయిన్ చేయాలి
- పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన స్థలాలను ఎంపిక చేయాలి
- ఇందిరా మహిళా శక్తిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా మహిళా శక్తిపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, కొత్త స్వశక్తి సంఘాల ఏర్పాటు,బ్యాంకు లింకేజీ రుణాలు,ఏకరూప దుస్తుల కుట్టు పనులు, ఎర్రుపాలెం, కల్లూరులో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు, పెట్రోల్ బంక్ ఏర్పాటు తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షిస్తూ పలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ

మిగతా 2 లో...

## నిర్విరామ ప్రభుత్వ సేవల అనంతరం ఘన వీడ్కోలు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన పదవీ విరమణ వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** నిర్విరామ ప్రజలకు ప్రభుత్వ పరంగా సేవలు అందించిన ఉద్యోగులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆగస్టు నెలలో పదవి విరమణ పొందిన 10 మంది ఉద్యోగుల

మిగతా 2 లో...

## గృహప్రవేశ మహోత్సవానికి బెండలపాడు రెడీ...!



- మంత్రి పొంగులేటి సూచనల మేరకు సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , తుంబూరు దయాకర్ రెడ్డి
- ఈ నెల 3న సీఎం రేవంత్ రెడ్డి రాక ఖరారు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రు గొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఈ నెల 3వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవానికి

మిగతా 2 లో...

## వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా సురక్షితంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

విద్యుత్ లైన్లు లేదా ఇతర అడ్డంకులు ఉంటే వాటి వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. శోభాయాత్రలో పాల్గొనే విగ్రహాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్లపై ఉన్న మాన్ హోల్ లు, డ్రెయిన్ సురక్షితంగా మూసి ఉంచాలని సూచించారు. తద్వారా శోభాయాత్రలో పాల్గొనే భక్తులు, వాహనాలు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ, లైటింగ్, అత్యవసర సహాయక బృందాల అందుబాటు వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

## మహిళల అభ్యున్నతికి ప్రణాళికా బద్ధంగా చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

అక్షరాస్యత పెంచే దిశగా పదవ తరగతి ఉత్తీర్ణత సాధించని మహిళలను గుర్తించి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ లో నమోదు చేయాలని ఏపీఎం వారిగా లక్ష్యాలు కేటాయించడం జరిగిందని, రాబోయే సమావేశం నాటికి లక్ష్యాలు చేరుకోని ఏపిఎం లపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలం పరిధిలో సమావేశం నిర్వహించుకుని ప్రణాళిక ప్రకారం అడ్మిషన్ లు నమోదు చేయాలని అన్నారు. జిల్లా సమాఖ్య సమావేశాలు రెగ్యులర్ గా జరగాలని అన్నారు.జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అర్బన్ ప్రాంతాల్లో అనువైన స్థలాలను ఎంపిక చేయాలని అన్నారు.సత్తుపల్లి పట్టణంలో ఎంపిక చేసిన స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు పనులు ప్రారంభం కావాలని అన్నారు.నిర్దేశిత లక్ష్యం ప్రకారం నూతన స్వశక్తి మహిళా సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని,గ్రామాలలో ఎస్.హెచ్.జి. లో లేని మహిళలను గుర్తించి నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని,బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు.మహిళా సంఘాల రుణాల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని, ఎన్.పి.ఏ. రికవరి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్.సన్యాసయ్య, డిపిఎం, ఏపిఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ మహోత్సవానికి బెండలపాడు రెడీ...!

(మొదటి పేజీ తరువాయి...)



ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సభాస్థలిని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం పరిశీలించారు.గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను పరిశీలించిన అనంతరం సభకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా వర్షం పడిన సందర్భంలో ప్రజలు, విచ్చేసే అతిథులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

# విపత్తు నిర్వహణ నిధుల క్రింద చేపట్టిన పనులు వివరాల సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)



సేకరించాలని, వీటి మరమ్మత్తు, పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని,వరదల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో గత వరదల సమయంలో వినియోగించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని,డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల యూసీలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో 720 కోట్ల విలువ గల 1009కిలో మీటర్ల ఆర్ అండ్ బి రోడ్లు, 11 కోట్ల విలువ గల జాతీయ రహదారులు,374 కోట్ల విలువ గల పంచాయతీరాజ్ రోడ్లు, 32 కోట్ల 73 లక్షల విలువ గల విద్యుత్ శాఖ పరికరాలు దెబ్బతిన్నాయని అన్నారు. భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని సిఎం ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ ఆగస్టు 26 నుంచి 28 తేదీలలో భారీ వర్షాలు మన రాష్ట్రంలో కురిసాయని ముఖ్యంగా మెదక్,కామారెడ్డి, నిర్మల్ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురువడంతో ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలో 4124 కోట్ల రూపాయల వరకు నష్టం సంభవించిందని అన్నారు.ఈ వీడియో సమావేశంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఎస్ఈ ఇరిగేషన్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, సిపిఓ శ్రీనివాస్, ఎన్డీఆర్ఎఫ్,, విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్,పోలీస్,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నిర్విరామ ప్రభుత్వ సేవల అనంతరం ఘన వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి...)



పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు.సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్య నారాయణ, ఇంటర్మీడియట్ విద్యాశాఖకు చెందిన ముదిగొండ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, శాంతి నగర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ చాంద్ పాషా, హార్టికల్చర్ శాఖకు చెందిన ఆఫీస్ సబార్డినేట్ వెంకటేశ్వరరావు, గిరిజన శాఖకు చెందిన హెడ్మాస్టర్ కొర్ర శివ, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన డిప్యూటీ డెమో సాంబ శివరెడ్డి, లంక సాగర్ పి.హెచ్.సి. సి.హెచ్.ఓ. పూలమ్మ, వైరా పి.హెచ్.సి. ఎంపిహెచ్ఎస్ పి. రాజ్యలక్ష్మి ,కూసుమంచి తహసిల్దార్ కార్యాలయ సబార్డినేట్ నరసింహాం, ట్రెజరీ విభాగం నేలకొండపల్లి ఎస్టిఓ అబ్దుల్ హఫీజ్ లు పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.డి.ఎస్.సి.డి.ఓ, జిల్లా అధికారులు చాలా చురుగ్గా పని చేశారని, జిల్లా పాలన సాఫీగా కొనసాగడంలో ఉత్సాహంగా,కీలకంగా పని చేశారని అదనపు కలెక్టర్ కొనియాడారు.పదవి విరమణ తర్వాత కూడా అంతే ఉత్సాహంగా ప్రభుత్వ విద్యా సంస్థలను పరిశీలించి మెరుగ్గా సేవలు అందించేందుకు సలహాలు, సూచనలు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఇంటర్మీడియట్ విద్యా శాఖ ప్రిన్సిపాల్ శ్రీనివాస అనేక మంది విద్యార్థులను జీవితంలో తీర్చిదిద్దారని అన్నారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఇంగ్లీష్ టీచర్ చాలా ప్రభావం చూపించిందని అన్నారు. రాబోయే యువతకు విలువలు ఉండాలంటే ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ చాలా కీలకమని అన్నారు. పదవి విరమణ తర్వాత కూడా సేవలు అందించాలని, విద్యార్థుల జీవితాలను మంచి మార్గం వైపు నడపాలని అదనపు కలెక్టర్ అన్నారు.పదవి విరమణ పొందిన డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ వార్డెన్ గ్రేడ్ 2 గా ప్రభుత్వ రంగంలో కెరియర్ ప్రారంభించానని అన్నారు.కరోనా సమయంలో విధులు నిర్వహణ చాలా సంతృప్తి ఇచ్చిందని, కార్యాలయ విధులకు సకాలంలో హాజరు కావడం, తన పని తాను సిన్సియర్ గా చేశానని అన్నారు. ఎన్నికల విధుల సమయంలో ఎంత ఒత్తిడి ఉన్నా మా శాఖ సిబ్బంది సహకారంతో తనకు కేటాయించిన విధులను కట్టుదిట్టంగా పూర్తి చేశానని అన్నారు. నేలకొండపల్లిలో మంజూరు చేసిన భవనాలు ఎస్సి సంక్షేమ శాఖ తరపున విజయవంతంగా మేయింటెన్ చేస్తున్నామని అన్నారు.పదవి విరమణ పొందిన వివిధ శాఖల ఉద్యోగుల అభిప్రాయాలను తెలియజేశారు.అనంతరం అదనపు కలెక్టర్లు పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన కూడలిలో ప్రయాణం ప్రమాదకరం

- వర్షా ప్రభావంతో ట్రాన్స్ఫార్మర్ తాకితే పెను ప్రమాదమే తెలిసిన తప్పనిసరి ప్రయాణం
- ప్రయాణికుల ఇబ్బంది గమనించి బస్ సెల్టర్ ల నిర్మాణం చేయాలని డిమాండ్
- టీడీపీ నేత వాసిరెడ్డి భాస్కరరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక తెలుగుదేశంపార్టీ టిఎన్ టియుసి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు నగరానికి వచ్చి పోయే ప్రయాణికులను ఇబ్బందులను ఉద్దేశించే మాట్లాడుతూ నగర ప్రధాన కూడలి ఇల్లందు క్రాస్ రోడ్డు, ఐటీ హబ్ బస్ స్టాప్, ఇక్కడికి రోజుకు వేలల్లో ప్రయాణికులు వస్తూ పోతుంటారు,ఖమ్మం నుండి వైరా,కొత్తగూడెం, భద్రాచలం,సత్తుపల్లి పట్టణాలకు వెళ్లు ప్రయాణికుల నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం ఇది, కొత్త బస్టాండ్ మరియు పాత బస్టాండ్ నుండి వచ్చే బస్సులకు ప్రధాన కూడలి కాబట్టి బస్టాండ్ ల వద్ద కన్నా ఇక్కడే వేచి చూస్తుంటారు.డ్రైనేజీ పనుల కారణంగా బస్ స్టాప్ షెడ్ లను క్రాస్ రోడ్డు నుంచి కోర్టు వరకు తొలగించారు కానీ డ్రైనేజీ కాలువల నిర్మాణ జాప్యంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరని అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు,డ్రైనేజీ కాలువల పనుల కోసం దాదాపు మూడు నెలలు కావస్తున్న పూర్తికాపవడం ఏంటని దుయ్యబట్టారు, బస్ స్టాప్ సేడ్ ల నిర్మాణం చేపట్టక పోవడంతో ఎండకి వానకి నిలువ నీడ లేకుండా నానా పాట్లు పడుతున్నారని అన్నారు, వర్షం వస్తే దగ్గరలో తల దాచుకోవడానికి ఎటువంటి షాపులు కూడా లేవని అధికారులు ఆలోచింపజేయాలని అన్నారు,అంతే కాక ట్రాన్స్ఫార్మర్ ఉండటంతో దాని ప్రక్కనే నిలబడి ఎదురు చూస్తూ జల్లు పడితే భయం భయంగా నిలిచొవలిసి వస్తుందని అన్నారు.ఇన్ని రకాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ పనులు నత్త నడకన సాగుతుండడం బాధాకరమని తక్షణమే మంత్రులు చొరవ తీసుకోవాలని కోరారు,ఇప్పటికైన సంబంధిత అధికారులు త్వరీతగా పనులను చక్కబెట్టి బస్సు సెల్టార్ లను నిర్మించి ప్రజల ఇక్కట్లను తీర్చాలని తెలుగుదేశంపార్టీ తరపున డిమాండ్ చేశారు.

# గణనాథుని పూజల్లో పాల్గొన్న మానసా నాని



**సత్తుపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని పాకలగూడెం గ్రామ పంచాయతీలో గల సత్యనారాయణపురం లో గణపతి నవరాత్రులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సోమవారం కాంగ్రెస్ నాయకులు మానసా నాని హాజరైనారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి,ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవ రాత్రులు ప్రత్యేక పండుగ అని,భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరు పూజిస్తారని, గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై మెండుగా ఉండి, సకల సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి. కావ్య తనకు కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో 7వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ, లింగం బంజర గ్రామస్థులు గ్రామంలో గతం నుంచి ఉన్న రోడ్డును ట్రాక్టర్ ద్వారా దున్ని చెడగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డును తిరిగి ప్రజా ప్రయోజనార్థం నిర్మించి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం పార్శీబంధంకు చెందిన షేక్ ఆసియా తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామానికి చెందిన జి. సత్యనారాయణ పుట్టకోట చెరువు 50 ఎకరాల పాటు ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటూ చెరువు సుందరీకరణ, ఆధునీకరణ పనులు చేపట్టాలని దరఖాస్తు చేయగా కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య,అధికారులు,పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సోమవారం స్థానిక గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్ లో పోలీస్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకున్నఅన్నదాన కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. ముందుగా పోలీస్ కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న గణేష్ మండపంలోని స్వామి వారని దర్శించిన పోలీస్ అధికారులు పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ పోలీసు సిబ్బందికి, పోలీస్ కుటుంబాలకు భోజనాలు వడ్డించారు.కార్యక్రమంలో అడిషనల్ ఎ ఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి,టౌన్ ఏసీపీ రమణ మూర్తి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఎస్బి ఏసీపీ మహేష్,ఎ ఆర్ ఏసిపీ సుశీల్ సింగ్,సిఐ లు రాజిరెడ్డి,కరుణాకర్,రామకృష్ణ,ఆర్ ఐ లు కామరాజు,శ్రీశైలం, సాంబశివరావు, సురేష్ పాల్గొన్నారు.

## మేకల నారాయణ సంస్కరణ సభలో పాల్గొన్న సిపిఎం నాయకులు



**కల్లూరు సెప్టెంబర్ 01 ప్రజా జ్యోతి:** సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ మేకల నారాయణ సంస్కరణ సభ మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు అధ్యక్షతన పెద్ద కోరుకొండి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు తాత భాస్కర్ రావు సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి జిల్లా నాయకులు విట్టల్ మండల కమిటీ సభ్యులు ముదిగొండ అంజయ్య దోమతోటి పుల్లయ్య వైరా మండల నాయకులు చాన్ పాపయ్య గ్రామ నాయకులు గోడ మంగయ్య హుస్సేన్ అబ్బన్న పాల్గొని మేకలు నారాయణకు ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులు కుమారులు రామారావు, రవీంద్ర, కూతురు నాగేంద్రమ్మ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పొన్నం వెంకటేశ్వరరావు గారు భాస్కర్ రావు మాట్లాడుతూ ఎన్నో గ్రామ పోరాటాలలో పాల్గొన్న వ్యక్తి నారాయణ అనేక ఉద్యమాలలో పాల్గొని కడదాకా ఎర్రజెండా కోసం పనిచేసి మరణించి న మేకల నారాయణ తన నమ్మిన సిద్ధాంతాన్ని ఇప్పటిదాకా ఆచరించి మరణించిన వ్యక్తి ధన్యజీవి అని కొనియాడారు .సిపిఎం నాయకులు అభిమానులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## పోషకాహారం పై ఐసిడిఎస్ కల్లూరు సెక్టార్ ర్యాలీతో ప్రచారం

**కల్లూరు సెప్టెంబర్01(ప్రజా జ్యోతి)** జాతీయ పోషణ మాసం సందర్భంగా ఐసిడిఎస్ కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పోషకాహారం పై సోమవారం ప్రచారం చేశారు. అనంతరం తల్లులతో నిర్వహించిన సమావేశంలో సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. పోషకాహార లోపం వలన వచ్చే సమస్యలను వివరించారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల పరిధిలో ర్యాలీ చేసి పోషకాహారం పై ప్రచారం నిర్వహించామని తెలిపారు.ఏ సి డి పి ఓ రత్తమ్మ మాట్లాడుతూ గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా పుడతారని, సుఖ ప్రసవం అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.



## గొర్రెపోతుల పోయాయని పలువురు ఫిర్యాదు

- పోలీసుల అదుపులో నలుగురు దొంగలు



**కారేపల్లి, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలోని మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు ఇంట్లో తన దొడ్లో కట్టివేసిన సుమారు 35 కేజీల గొర్రెపోతును గత రాత్రి ఇద్దరు దుండగులు అపహరించారు. వెంటనే గొర్రెపోతు పోయిందని గమనించిన గడ్డం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ఊర్లో రెండు ద్విచక్ర వాహనాలపై తిరుగుతుండగా దూదిమెట్ల శివ,ఎల్లబోయిన సురేష్ అనే ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా ఉండడంతో వారిద్దరినీ ప్రశ్నించగా దూదిమెట్ల శివ వేసుకున్న చొక్కాపై గొర్రెపోతును ఎత్తుకున్న ఆనవాళ్లు కనిపించడంతో వారిని ఎంతసేపు ప్రశ్నించినా గానీ సమాధానం సరిగా చెప్పకపోవడంతో కారేపల్లి పోలీసులకు సమాచారం అందించి వారిద్దరిని పోలీసులకు పట్టించారు. ప్రస్తుతం ఈ ఇద్దరు కారేపల్లి పోలీస్లు స్టేషన్లో విచారించగా అదే గ్రామానికి చెందిన మరో ఇద్దరు పేర్లు చెప్పగా వారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కాగా గత శనివారం రాత్రి దొంగిలించబడ్డ గొర్రెపోతును పోలీసులు ఆదివారం రికవరీ చేసి పోలీస్ స్టేషన్కు తరలించిగా నలుగురిని కలిపి పూర్తిస్థాయిలో విచారించగా ఉసిరికాయలపల్లి, సీతారాంపురం,ఆలియా తండా గ్రామాలలో కూడా గొర్రెపోతులు మేకపోతుల తోపాటు ఉసిరికాయలపల్లిలో ఒక ఇంట్లో 25 కోళ్ల ను కూడా అపహరించార అనే విషయంపై విచారిస్తున్నట్లు బాధితులు తెలిపారు.

## సిపిఎస్ అంతం- యూటీఎఫ్ పంతం

- TSUTF సింగరేణి మండల కమిటీ

**కారేపల్లి, సెప్టెంబరు 1, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్ అందించిన వారికి పెన్షన్ పై నూతన పెన్షన్ విధానం అమల్లోకి వచ్చిన సందర్భంగా సోమవారం మండలంలోని అన్ని పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TSUTF) ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఉదయం నుండి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తాం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తాం అని ఉద్యోగులకు ఇచ్చిన మొదటి హామీని ప్రజా ప్రభుత్వం నెరవేర్చకపోవడం శోచనీయమని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ రాందాస్, మండల అధ్యక్ష కార్యదర్శులు కేవీ కృష్ణా రావు, బానోత్ మంగీలాల్ లు డిమాండ్ చేశారు. నిరసనను తెలిపిన వారిలో ఉపాధ్యక్షులు ఆర్. నాగలక్ష్మి, B. సూర్య, కోశాధికారి మరి. నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు గుత్తా ఫణికుమార్ మండల కార్యదర్శులు రామకృష్ణ, రామారావు, సుజాత, మరియ. సోమయచారి, శివకోటి, కే. నరేంద్ర, D. సావిత్రి, కృష్ణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ కి నారాయణ ఒలంపియాడ్ విద్యార్థి ఎంపిక



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం స్థానిక కవి రాజ్ నగర్ వీధి–13 గల నారాయణ ఇంగ్లిష్ మిడియం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బచ్చుపల్లి ఇషాన్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ కి ఎంపికయ్యాడు . ఎంపికయిన బచ్చుపల్లి ఇషాన్ ను ఖమ్మం నారాయణ విద్యాసంస్థలు ఏ.జి.యం యస్. రాంకీ అభినందించి నారాయణ విద్యా సంస్థలో విద్యా తో పాటు క్రీడలు మరియు అన్ని రంగాలలో కూడా ప్రాముఖ్యత ఇస్తాము అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలొ అర్.ఐ క్రాంతి కుమార్ ఇషాన్ కి అభినందనలు తెలిపారు .పాఠశాల ప్రిన్సిపల్ అమలోద్భవి బచ్చుపల్లి ఇషాన్ ను అభినందిస్తూ విద్యతోపాటు అన్ని రంగాలలో తమ ప్రతిభను కనబరిచే విధంగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ , డీన్ మాధవరావు , ఎ.ఓ నాగేశ్వరరావు , పి.ఈ.టి చందు తో పాటు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థి తల్లిదండ్రులు , బచ్చుపల్లి నవీన్ కుమార్ , పావని పాల్గొన్నారు.

## గణనాధికి పూజలు అర్పించిన వేమిరెడ్డి త్రివేణి కుటుంబం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం గణేష్ ని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో చింతల వారి వీధిలో ప్రతిరోజు నిత్యం గణనాథనికి పూజలు అర్పించడం జరుగుతుంది. సోమవారం గణనాధుని పూజ అర్పించిన వేమిరెడ్డి త్రివేణి కుటుంబ సభ్యులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ తొమ్మిది నవరాత్రులు భయ భక్తులతో నిత్యం పూజలు చేస్తూ గణనాధని పూజించడం జరుగుతుంది. బుచ్చిరెడ్డిపాలెం గ్రామ ప్రజల పై గణనాథని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కమిటీ సభ్యులు నిర్వహించారు.

## గ్యాస్ సిలిండర్ పేలి మహిళకు తీవ్ర గాయాలు



**బోనకల్, సెప్టెంబర్01, (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన తన్నీరు వెంకట్రావమ్మ(65) ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అయ్యి మంటలు చెలరేగాయి.ఈ ప్రమాదంలో వెంకట్రావమ్మకు తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు చాకచక్యంగా గ్యాస్ సిలిండర్ మంటల ప్రమాదం నుంచి బయటకు తీసుకువచ్చి మంటలను ఆర్పివేశారు.స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది కోట భాను సహాన్, ఎంఎం చక్రవర్తి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## కలెక్టరేట్ ఎదుట నిధుల దుర్వినియోగంపై డ్వాక్రా మహిళల నిరసన దీక్ష

- మండల ఏపిఎం వ్యవహార శైలిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న మహిళలు



**బోనకల్, సెప్టెంబర్ 01,(ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని గోవిందాపురం (ఏ)గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు సంఘంలోని నిధులు దుర్వినియోగం చేశారని కళ్ళకు నల్ల గంతలు కట్టుకొని తమ నిరసన దీక్ష చేపట్టారు,గత నెల రోజుల క్రితం గ్రూపులలో నిధులు దుర్వినియోగం గుర్తించిన మహిళలు ఇదే విషయమై మండల ఏపీఎం సంప్రదించగా అప్పుడు ఉన్న ఏపిఎం కట్టా సురేంద్రబాబు నిధుల దుర్వినియోగాన్ని గుర్తించారని తెలుపుతూ,సురేంద్రబాబు బదిలీపై వెళ్లడంతో కొత్తగా వచ్చిన ఏపిఎం కొట్టే వెంకటేశ్వరరావు వద్దకు వెళ్లి ఎన్నిసార్లు విన్నవించినా గాని సమస్యను పట్టించుకోక పోగా పై అధికారులకు తప్పుడు సమాచారం అందిస్తూ సమస్యను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు,ఇప్పుడు ఉన్న ఏపిఎం గతంలో చాలా కాలం ఇదే మండలంలో పనిచేయడంతో ఏపిఎం పాత్ర పై తమకి అనుమానం ఉన్నట్లు వారు తెలిపారు, ఇదే విషయమై సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షను చేసి తమ సమస్యను పరిష్కరించాలంటూ ప్రజావాణిలో మెమొరండం అందించినట్లు గ్రూప్ సభ్యులు తెలిపారు.నిధుల దుర్వినియోగంపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టని పక్షంలో ఎటువంటి న్యాయపోరాటానికి కూడా వెనకాడబోమని మహిళలు తెలియజేశారు.ఈ నిరసన కార్యక్రమంలో గోవిందపురం మహిళాలా సంఘం అధ్యక్షురాలు, సభ్యులు పాల్గొన్నారు.

## గణపతి లడ్డూను దక్కించుకున్న ముస్లిం ఆర్ఎంపి వైద్యులు షేక్. జానీపాషా

- మతసామరస్యానికి ప్రతీక అంటూ గ్రామంలో ఆనందోత్సాహాలు..



**తల్లాడ, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని బాలపేట గ్రామంలో శ్రీవిద్య గణేష్ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహాన్ని నెలకొల్పారు. ఐదు రోజులు పాటు లంబోదరుడికి గ్రామస్తులందరూ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆదివారం రాత్రి మహాగణపతి లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ పాటలో పాల్గొన్న ఆ గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్ఎంపీ వైద్యులు షేక్. జానీ పాషా అందరికంటే అధిక ధరకు లడ్డూను 30, 516 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం భక్తుడు లడ్డూను సొంతం చేసుకోవడం పట్ల గ్రామంలో ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సంఘటన మతసామరస్యానికి ప్రతీకతో పాటు స్నేహపూర్వక సంబంధాలు బలపడతాయని పలువురు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో పత్రిక సమావేశం

- జిల్లా అధ్యక్షులు పూవాళ్ళ దుర్గ ప్రసాద్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదించినందున పెద్ద ఎత్తున జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ల ఆధ్వర్యంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్,నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి,శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు , ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు,టిపిసిసి ప్రధాన కార్యదర్శులు నూతి సత్యనారాయణ, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, కట్ల రంగారావు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, ఏ ఐ సి సి సేవాదళ్ కోఆర్డినేటర్ చోటా బాబా,రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, హారికా నాయుడు,కార్పొరేటర్లు కమర్తపు మురళీ , కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, వేజండ్ల సాయి కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి మరియు శ్రేణులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బి సి బిల్ పై గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఇట్టి విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసు కెళ్లాలని 10 ఏళ్ళు అధికారంలో ఉండి కేసీఆర్ బీసీలను అనగదొక్కారని,కేసీఆర్ చేసిన బిసి బిల్లు బిసిలకు మరణ శాసనం అయ్యిందని.బిసి కులఘనన చేసి పకడ్బందీగా గా బిసి బిల్లు తెచ్చి బిసిలకు రాజకీయ సుస్థిర స్థానం కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదని రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఆశయాల మేరకు ఎవరి జనాభా ప్రకారం వారి వాటా ఉండాలన్న లక్ష్యం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,క్యాబినెట్ మంత్రి వర్గం నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పని చేసిందన్నారు.కులఘనన చేపట్టి బీసీ కమిషన్,డెడికేటెడ్ బిసి కమిషన్ వేసి అసెంబ్లీ, మండలి లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ బిల్లు చేశారని,ఆ బిల్లులు గవర్నర్ రాష్ట్రపతికి పంపి ఆలస్యం అవుతుంటే కోర్ట్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ చేయమంటే ఆర్డినెన్స్ తెచ్చారని,ఆర్డినెన్స్ కూడా గవర్నర్ ఆమోదించకపోవడంతో నిన్న అసెంబ్లీ లో మళ్ళీ రిజర్వేషన్లు పరిమితి ఎత్తివేస్తూ 42 శాతం బిసి రిజర్వేషన్లు చేసి బిల్లు పాస్ చేసి చూపించారని,కులఘనన, బిసి కమిషన్,డెడికేషన్ కమిషన్,క్యాబినెట్ సమావేశంలో ఆమోదం, అసెంబ్లీ ఆమోదం, ఆర్డినెన్స్, ఇప్పుడు అసెంబ్లీ లో రిజర్వేషన్లు పరిమితి ఎత్తివేస్తూ బిల్లు ఇన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు మంత్రి వర్గం పూర్తి చిత్తశుద్ధితో పని చేసిందన్నారు.ఎన్ని రాజకీయ,సాంకేతిక, న్యాయ పరమైన అడ్డంకులు వచ్చినా ఎదుర్కొని నేడు బిసిల రిజర్వేషన్లు విషయంలో అన్ని చేసి చూపించారని,మన చిత్తశుద్ధి, పనితనాన్ని కాంగ్రెస్ నాయకులు జిల్లాలో,మండలాల్లో,పట్టణాలలో,గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, బిసి రిజర్వేషన్లు హీరో గా కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, ఖర్గే మరియు మన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలబెట్టాలనీ,స్థానిక సంస్థల ఎన్నికలలో మనం పూర్తి స్థాయిలో విజయం సాధించాలని,20నెలల కాంగ్రెస్ పాలనలో చేసిన ప్రజా పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, బిసి రిజర్వేషన్లు పెద్దఎత్తున కింది స్థాయి వరకు తీసు కెళ్ళాలని ఈ కార్యక్రమంలో శెట్టి రంగారావు,జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ షేక్ అబ్బాస్ భేగ్, దేవత్ శంకర్ నాయక్, రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,దివ్య, ఫజల్,సాదీ శంకర్,యాసబోయిన శ్రీశైలం,కాళంగి కనకరాజు,తూములూరి లక్ష్మీ నరసింహారావు, కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్, ఏలూరి రవికుమార్, లింగాల రవికుమార్,కమతం రామకృష్ణ,పోలురి రమేష్, జి వి ఎల్ నరసింహారావు, తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు, బెజ్జం గంగాధర్, జాని, షేక్ రజ్జీ భాయ్,మహమూద్,భువనేశ్వర్ రాజు ,భూక్యా సురేష్ నాయక్, అల్లే సాయికిరణ్, బడేటి యాకేశ్వరరావు,యశ్వంత్, ఆదర్శ్ నాయుడు, కె నారాయణ, పూర్ణచందర్, రమాదేవి,బలుసు లక్ష్మీ,అన్నపూర్ణ,సుకన్య, ఉమాదేవి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి

- పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు నిరసన

**బోనకల్, సెప్టెంబర్01,(ప్రజాజ్యోతి ):** పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయటం జరిగింది.ఈ సందర్భంగా టియస్ యుటియఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టి ఉపాధ్యాయ ఉద్యోగుల,పెన్షన్ హక్కును కాలరాస్తునాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా సిపియస్ విధానం రద్దు చేసి ఓపియస్ విధానం ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.తక్షణమే 2003 డియస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఓపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు రత్నాకర్, టిపిటిఎఫ్ నాయకులు యాకోబ్ పాషా, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాల్ రావు, మండల కోశాధికారి జల్లా కోటయ్య, మండల కార్యదర్శులు పి .నరసింహారావు, కే నిర్మల, కే .సురేష్, సీనియర్ నాయకులు కె.లక్ష్మణరావు, కే. సురేష్, బానోత్ .రమేష్, ఎం. లవకుశ ,శ్రీలక్ష్మి, పద్మావతి, విపుల ,సుధా ప్రీతి, శ్రావణి, పావని, నాగశ్రీ, కేశవరావు, శ్రీనివాస్,పిఆర్టియు నాయకులు సీతారామ స్వామి,ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగరంలోని శాంతినగర్ ఏరియాలో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహించబడుతున్న శ్రీ గణేష్ ఉత్సవాల్లో భాగంగా పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది.పల్లా కిరణ్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ అన్నదానం చేయడం నాకు ఎంతగానో ఇష్టమైన విషయం. అన్నదాన కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించడం నాకు ఎంతగానో సంతోషాన్ని కలిగించిందన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,ముఖ్యులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# లయన్స్ క్లబ్బుల సేవలను గ్రామస్థాయిలోనూ అందిస్తాం..

- **ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ..**





**తల్లాడ(వైరా), సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):** ఖమ్మం జిల్లాలో సేవలు మరింత విస్తృతం చేయాలని గ్రామస్థాయిలలో లయన్స్ సేవలు అవసరాలు ఉన్నాయని వారందర అవసరాలు తీర్చే విధంగా నూతన క్లబ్బులను ఏర్పాటు చేస్తున్నామని లయన్స్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీ కృష్ణఅన్నారు. కొనిజర్ల కళ్యాణమండపము నందు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వైబుచ్చిరామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొనిజర్ల సన్నాహక సమావేశం నందు ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అండగా ఉంటూ వస్తోందని ప్రజల యొక్క అవసరాలకు ఉపయోగపడే హాస్పిటల్స్ నిర్మాణం లోను లయన్స్ ఇంటర్నేషనల్ ఫండ్ కోట్ల రూపాయలు వెచ్చిస్తుందని అటువంటి అంతర్జాతీయ స్థాయిలో జరిగే సేవలు ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తేవాలని లయన్స్ క్లబ్ వైరా స్థాపించిన వాటి నుండి నేటి వరకు కొన్ని కోట్ల రూపాయల ద్వారా వివిధ సేవా కార్యక్రమాలకు ఖర్చు చేశామని లయన్స్ సేవలు 220 దేశాల్లో కొనసాగుతున్నాయని అన్నారు. గాట్ అంబాసిడర్ దారా కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు చేయలేనటువంటి కొన్ని సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు చేస్తున్నారని ప్రతి ఒక్కరు సహకరించాలని వీటితోపాటుగా వివిధ రకాలైనటువంటి సేవ కార్యక్రమాలు పెంపొందించే విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు సూచన మేరకు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కొణతం శ్రీనివాసరావు సెక్రటరీగా నరేష్ కోశాధికారిగా సంపత్ ను ఏకగ్రీవంగా సన్నాహక సమావేశంలో ఎన్నుకున్నారు. 23 మంది క్లబ్బు సభ్యులు పాల్గొన్నారు.నూతన అధ్యక్షులు కొణతం శ్రీనివాసరావు మాట్లాడుతూ నన్ను నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు వైరా లయన్స్ క్లబ్ నిర్వాహకులకు ముఖ్యంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్ రావు ఉంద్రు శ్యాంబాబు సూచనల మేరకు వారి స్ఫూర్తితోనే కొణిజర్ల లయన్స్ క్లబ్బును సేవా కార్యక్రమాల్లో ముందు ఉంచుతానని వైరా లయన్స్ క్లబ్ బాటలోనే మా క్లబ్ సభ్యులందరూ ముక్తకంఠంతో సేవా కార్యక్రమాలకు చేయూతనందించి నిరుపేదలను పేదలను ఆదుకుంటామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో వీధి వ్యాపారం చేసుకునే మహిళలకు లయన్స్ క్లబ్ గొడుగులు అన్నవరం కు చెందిన బీద విద్యార్థినికి 10,000 రూపాయల ఆర్థిక సాయం అన్నవరం గ్రామం నుండి తనికెళ్ల ఉన్నత పాఠశాల వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థికి సైకిల్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల మా జీ సర్పంచ్ సూరంపల్లి రామారావు జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ విజన్ కోఆర్డినేటర్ ఉం దు శ్యాం బాబు, రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్ర రావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు గ్రేట్ విజన్ సెక్రటరీ గంగవరపు కిషన్ రాయి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ తోటకూర శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా మోర్ల అశోక్ ఏకగ్రీవ ఎన్నిక



**బోనకల్, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి):** మండల రేషన్ డీలర్ల సంఘం నూతన కమిటీని రేషన్ డీలర్ల జాయింట్ సెక్రెటరీ సుంకర రామారావు ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు, మండల అధ్యక్షునిగా బోనకల్ డీలర్ మోర్ల అశోక్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,సెక్రటరీగా భూక్య వరలక్ష్మిని ఎన్నుకోవడం జరిగింది, నూతనంగా ఎన్నికైన రేషన్ డీలర్ల కమిటీకి పలువురు అధికారులు,రేషన్ డీలర్లు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు,ఈ సందర్భంగా మండల రేషన్ డీలర్ల సంఘం నూతన అధ్యక్షుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను బాధ్యతయుతంగా నిర్వర్తిస్తానని,రేషన్ డీలర్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అశోక్ కుమార్ తెలియజేశారు.

## అక్రమ దారుల పై చర్యలు తీసుకోండి



**కల్లూరు సెప్టెంబర్ 01 ప్రజా జ్యోతి:** కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకొండి సమీపంలో తాళ్లూరు వెంకటాపురం వద్ద కొన్ని సంవత్సరాల క్రితం వాగు వద్ద ఆక్రమణకు గురైన స్థలం ద్వారా వరద ఉధృతికి పొలాలు ముంపుకు తరచూ గురికావడంతో పండే పంటలు నష్టానికి గురికావడం వలన అదేవిధంగా ప్రాంతంలో జమ్మి ఎక్కువగా పెరగడం వలన నీటిపారుదలకు అవకాశం లేనందున వెంట ఉన్న పంట పొలాలు మునిగి పోవడం చేపల చెరువుల వల్ల కూడా నీరు పోయేందుకు మార్గం లేనందున పంట పొలాలు ముంపుకు గురవుతున్నాయని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతులు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు పత్రం అందించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యను విన్నవించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దయాకర్ రావు, రామారావు, రామకృష్ణ, రెడ్డి పెద్ద కృష్ణ , మారేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండలంలో నీటి నిల్వలు తొలగింపు

- **ఎంపీఓ,ఎం రవీంద్ర ప్రసాద్**

**కారేపల్లి, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గ్రామాలతో పాటు మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం నీటి నిలువల తొలగించు కార్యక్రమాన్ని ఎంపీ ఓ, మల్లెల రవీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నిరుపయోగంగా ఉన్న నివాస స్థలాలలో నీటి నిల్వలను గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రూ ఆధ్వర్యంలో తొలగించారు. వీటితోపాటు ఇటీవల కురిసిన వర్షాలకు పూడిపోయిన సైడ్ కాలవల మట్టి తొలగించి నీరు ప్రవహించేటట్లుగా చేశారు. నిరుపయోగంగా ఉన్న ఇంటి స్థల యజమానులకు మీ కాలి నివాస స్థలం వలన చెత్తాచెదారం పెరిగి నీటి నిల్వలు ఉండి దోమల ఉధృతికి అవకాశం ఉండటం వలన పక్కనే ఉన్నటువంటి నివాసులకు డెంగు మలేరియా వచ్చే అవకాశం ఉన్నందున మీరు వెంటనే కాలీ స్థలాలను శుభ్రం చేసుకోవాలని నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ గ్రామాలలో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, మండలంలో అధిక వర్షాలు పడుతున్నాయి ఈ వర్షం వల్ల ఇంటి పరిసరాలలో ఎలాంటి నీటి నిల్వలను ఉంచుకోవద్దు, నీటి నిలవల వలన డెంగు దోమలు వృద్ధిచెందే అవకాశం ఉంది దానితో డెంగు మలేరియా వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి, కాచి చల్లార్చిన నీరును మాత్రమే తాగాలి, వేడివేడి ఆహారం భుజించాలి, వర్షాల వల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అవసరమైతేనే ఇండ్ల నుంచి బయటికి రావాలని ఆయన సూచించారు. ఏదైనా ఇబ్బంది కలిగిన, అత్యవసరమైన వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి, మండల అధికారులకు సమాచారం అందించాలని మండల ప్రజలకు సూచించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాము

**కారేపల్లి, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని బీసీ సంఘం నాయకులు అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సింగరేణి మండల బీసీ సెల్ అధ్యక్షులు బోళ్ళ రమేష్ ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నటువంటి బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను గత ఏ ప్రభుత్వం చేపట్టలేదు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసిన ఘనత రేవంత్ రెడ్డి అని ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకున్న ఘనత రేవంత్ రెడ్డి సర్కార్దని కొని ఆడారు. ఇన్ని రోజులు బీసీల ఓట్ల తో గెలిచిన ఏ నాయకుడు బీసీల గురించి పట్టించుకోలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సమాజంలో మంచి గుర్తింపు తెచ్చినందుకు రాష్ట్రంలో ఉన్న బీసీలందరూ రుణపడి ఉంటారని వారు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీలందరూ ఐక్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా బీసీ గణన చేయలేదు, తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ధైర్యంగా ఒక్క అడుగు ముందుకేసి బిసి కులగనన చేశారని, కేంద్రంలోఅధికారంలో గల బిజెపి పార్టీ కులగననకు ఎన్ని అడ్డంకులు ఏర్పరిచిన వారి అడ్డంకులను సేదించి రాష్ట్రంలో కులఘనన నిర్వహించి 42% బీసీలకు కేటాయించడం మనందరికీ ఆనందదాయకమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, పెద్ద బోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, పోల గాని శ్రీనివాస్, ముత్యాల సురేష్, గమిడి నరసింహారావు, అడప పుల్లారావు, కడారి ఉపేందర్, అనీఫ్,ఎండి యాకుబ్ పాషా, ఎస్ కే పాష, పిట్టల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా తప్పులను సవరించండి




**కల్లూరు సెప్టెంబర్ 01 ప్రజా జ్యోతి:** ఓటర్ల జాబితా తప్పులు సవరించాలని కోరుతూ చెన్నూరు ఓటర్లు కల్లూరు తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. చెన్నూరుకు సంబంధించిన ఓటర్లు పేరువంచకు సంబంధించిన ఓటర్లు జాబితాలో ఉండటం వలన రాబోయే స్థానిక ఎన్నికల్లో నష్ట పోతామని తమ ఓట్లను మా గ్రామంలోని వార్డులో ఉంచాలని లేనిచో ఆందోళన చేస్తామని అన్నారు. కల్లూరు లోని సోమవారం ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు, రావికంపాడు, గ్రామాలకు చెందిన ఓటర్లతో పాటు మండల సిపిఐ కార్యదర్శి దయాకర్ రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 108 రకాల ప్రసాదాలతో గణనాథుడికి పూజ



**ప్రజా జ్యోతి నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం,నేలకొండపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయంలో కొలువుదీరిన వినాయకుడికి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు 108 రకాల నైవేద్యాలను సమర్పించారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి గణనాథుడిని దర్శించుకున్నారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈకార్యక్రమంలో,ఆలయపూజారి,మధుసూదనాచార్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.